తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

శుక్రవారం
4 జూలై 2025

పేజీలు : 10

Follow :





## మున్సిపాలిటీల్లో..

# జోరుగా ఎన్నికల సందడి

- ఇల్లిల్లు తిరుగుతున్న ఆశావహులు
- పార్టీలు మారిన కౌన్సిలర్ల బెర్తులు భద్రమేనా ...!
- అధికార పార్టీకి తప్పని టికెట్ల తలనొప్పి ..?

**వనపర్తి,జూలై03 (జనంసాక్షి):**
రాష్ట్రంలో గ్రామ పంచాయతీలతో పాటే మున్సిపల్ ఎలక్షన్స్ జరుగుతాయని ప్రచారం ఊపందుకుంది. దీంతో పల్లెలతో పాటు పట్టణాల్లో కూడా ఎన్నికల సందడి మొదలైంది. తాజా మాజీ కౌన్సిలర్లు, గతంలో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులే కాకుండా ఎలాగైనా సరే తాము కూడా పోటీ చేసి తీరాలన్న పట్టుదలతో కొంత కాలంగా ఉవ్విళ్ళూరుతున్న ఆశావహులు ఇప్పటికే వార్డుల బాటపట్టారు. ఓటర్లతో గల బంధుత్వాలు, స్నేహాలు, పరిచయాలను గుర్తు చేసుకుంటున్నారు. మరికొంత మంది ఆశావహులైతే తమ మద్దతుదారులను కూడగట్టుకునే పనిలో తలమునకలు అవుతున్నారు. వారికి మందు, విందు ఏర్పాటు చేయగా, ఎన్నికల్లో మరింత ఖర్చు పెట్టడానికి సిద్దం అవుతున్నారు. పట్టణాల్లోని చౌరస్తాలు, హెూటళ్ళు తదితర ప్రాంతాల్లో ఎక్కడ చూసినా మున్సిపాలిటీల ఎన్నికల చర్చలు కొనసాగుతున్నాయి. అయితే త్వరలో జరుగబోయే మున్సిపల్ ఎన్నికలు అధికార ప్రతిపక్ష పార్టీలకు తలనొప్పులు తెచ్చి పెట్టే అవకాశం లేకపోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పలువురు మున్సిపల్ చైర్మన్లు కౌన్సిలర్లు అధికార పార్టీలో చేరారు. మరి ప్రస్తుత ఎన్నికల్లో వారికి కాంగ్రెస్ టికెట్లు దక్కుతాయో లేదో అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. అయారామ్, లకే టికెట్లు ఇస్తే గత పదేళ్ళ పాటు బీఆర్ఎస్ హయాంలో ఇబ్బంది లెదుర్కొన్నామని పదవుల కోసమే పార్టీని నమ్ముకొని పనిచేస్తున్న తమకు టికెట్లు ఇవ్వాల్సిందేనని పాత కాంగ్రెస్ శ్రేణలు పట్టుబడుతున్నారు. అందుకే మున్సిపాలిటీల ఎన్నికలు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు తలనొప్పులుగా మారనున్నాయి.

**పంచాయతీలతోపాటే మున్సిపల్ ఎన్నికలు**
తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. గ్రామ పంచాయితీలు, మండల, జిల్లా పరిషత్‌లు ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల్లో అభివృద్ధి కుంటుపడిందని ప్రతి పక్ష పార్టీలు తరుచూ విమర్శలు చేస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్లు సవరించాలని నిర్ణయించింది. బీసీలకు 42 శాతం రిజర్వే షన్లు ఇచ్చేందుకు కసరత్తు చేస్తోంది. ఈ మేరకు అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపింది. కాని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ పెద్దలు అంగీకరిస్తే తప్పా బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మోక్షం లభించదన్న వాస్తవం రేవంత్ రెడ్డి సర్కార్‌కు తెలుసని, అయినప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నదని బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఘాటుగానే విమర్శిస్తున్నాయి. పంచాయతీ ఎన్నికలతో పాటే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. *మిగతా 5లో..*

# 'ఎస్సీ ఎస్టీ' బాధితులకు పరిహారం ఇవ్వాలి

**కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరి హారం త్వరగా అందించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎస్పీ యోగేష్ గౌతమ్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసులను పోలీసు అధికారులు సీరియస్‌గా తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఎస్సీఎస్టీ కేసులకు సంబంధించి బాధితులకు నష్టపరిహారం బడ్జెట్ వచ్చిన వెంటనే చెల్లించాలని సూచించారు. ప్రతీ మూడు నెలల కోసారి జిల్లా స్థాయి విజిలెన్స్ మాని టరింగ్ కమిటీ సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. గత నెల 11న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధ్యక్షతన స్థానికంగా జరిగిన సమావేశంలో సూచించిన అంశాలను అందరూ పాటిం చాలన్నారు. ప్రతి నెలా చివరి సోమవారం గ్రామాల్లో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమస్య ఉన్నప్పుడు వెంటనే అధికారులు స్పందించాలని ఆమె తెలిపారు. కాగా అంతకు ముందు సమావేశంలో డిఎస్పీ నల్లపు లింగయ్య 2023 నుంచి 2025 వరకు జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన ఎస్సీ ఎస్టీ కేసుల వివరాలను వెల్లడించారు. సీ సెక్షన్ అధికారిని మాట్లాడుతూ 2023 లో నమోదైన 32 కేసులకు గాను 16 కేసుల్లో బాధితులకు నష్టపరిహారం *మిగతా 5లో..*

# వనపర్తిని ఆదర్శ మున్సిపాలిటీగా మారుద్దాం

**ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి బ్యూరో, జులై 03 (జనంసాక్షి)**
వనపర్తి అభివృద్ధికి కంకణ బద్దులమై పని చేస్తున్నామని నియోజకవర్గం శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. గురువారం ఉదయం ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆర్డీవో, తాశీల్దార్, మున్సిపల్ కమిషనర్‌లతో కలిసి వనపర్తి జిల్లా కేంద్రంలోని వివేకానంద కూడలి నుండి రామాలయం వరకు మార్నింగ్ వాక్ చేపట్టారు. వ్యాపార, వాణిజ్య, సముదాయ జమానులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం అభివృద్ధికి అవసరమైన రూ.234 కోట్ల ప్రణాళికల నివేదికలను సీఎం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. మూడు సంవత్సరాల వ్యవదిలో ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తూ వనపర్తి మునివిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా మారుస్తామన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు, వ్యాపారం, వాణిజ్య సముదాయాల యజమానులు సహకరించాలని కోరారు. మూడు నెలలో రూ.50 కోట్లతో 20 సీసీ రోడ్డు పనులను పూర్తి చేసి చరిత్ర సృష్టించామన్నారు. హిందూ స్మశానా వాటిక,రోడ్లు,మంచినీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని మున్సిపాల్ ఆధికారులకు ఎమ్మెల్యే సూచించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఆర్డీవో సుబ్ర హ్మణ్యం, తాశీల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# పేదల కళ్ళల్లో ఆనందమే ప్రభుత్వ ధ్యేయం

- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి
- అట్టహాసంగా ఇందిరమ్మ ఇళ్ల పట్టా పంపిణీ

**చేర్యాల, జులై 03 (జనంసాక్షి)**
పేదవారి కళ్ళల్లో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం చేర్యాల మండల కేంద్రంలోని కళ్యాణి గార్డెన్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టా సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమానికి ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదవారి కళ్ళల్లో ఆనందం చూడటానికి ఎంత దూరమైన వెళ్తారని, ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పేదవారికి సొంత ఇంటి కలను నిజం చేసేందుకు ముందుకు వెళుతోందని, రాబోయే రోజుల్లో కూడా ఈ పథకం నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు ఇళ్లు వస్తుందో రాదో అనే అయోమయ స్థితిలో ఉన్న ప్రజలకు చేర్యాల పట్టణంలో చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట మండలాలకు చెందిన అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టా పంపిణి అధికారికంగా ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తీసుకువచ్చి పేద వారి కళ్ళల్లో ఆనందం కలిగించిందని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇల్లులు పూర్తి చేయాలని తెలిపారు. డిసిసి అధ్యక్షు లు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గత పది సంవత్సరాలుగా ఏ ఒక్కరికి ఇళ్లు రాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇందిరమ్మ ఇళ్ల పథకం అర్హులైన పేదవారికి ఇస్తుందని నమ్మకంతో ప్రజలు ఉన్నారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అర్హులైన పేదవారిని గుర్తించి ఇండ్లు పంపిణీ కార్యక్రమం చేయడం జరుగుతుందని, జిల్లా ఇన్చార్జ్ మంత్రి-గృహ నిర్మాణాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్



రెడ్డికి, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి ,జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, పుర్మ ఆగంరెడ్డి, మాజీ జెడ్పిటిసిలు గిరి కొండల్ రెడ్డి, దాసరి కళావతి, కొమ్ము నర్సింగ రావు, మండలాల అధ్యక్షులు మేక మల్లేశం, కొమ్ము రవి, మహదేవుని శ్రీనివాస్, కోల సాయిలు గౌడ్, దాసరి శ్రీకాంత్, బందీగ రాకేష్ కృష్ణ, అందె నాని బాబు, పిఎసిఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ, మార్కెట్, డైరెక్టర్లు, పిఎసిఎస్ డైరెక్టర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేతుల మీదుగా

## సైన్స్ ల్యాబ్ అదనపు తరగతి గదుల ప్రారంభం

**రాజాపూర్, జులై3(జనంసాక్షి) :**

రాజపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధునాతన సైన్స్ ల్యాబ్, అదనపు తరగతి గదుల నిర్మాణానికి పీఎం శ్రీ నిధుల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన మద్దతుతో ఇవాళ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ, జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, విద్యార్థులకు ఉపయోగపడే తరగతి గదులు, సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు. జడ్చర్లకు నవోదయ పాఠశాల కావలని ఎంపీని కోరిన అనిరుద్ రెడ్డి. విద్యార్థుల భవిష్యత్తు బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది అని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధయులు, బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**కల్వకుర్తి జులై 3(జనం సాక్షి)**



కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన పొట్లపల్లి మాధవి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స చేసుకున్న అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవడంతో 25 వేల రూపాయల చెక్కును కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలీ సురేందర్ రెడ్డి, సంతు యాదవ్, శివకృష్ణలతో కలసి యువజన కాంగ్రెస్ నాయకుడు ఫక్రుద్దీన్ బాధితురాలికి అందజేశారు. ఫక్రుద్దీన్ మాట్లాడుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు.

## కొండాపూర్ సీఐ, ఎస్సైలకు సన్మానం

**కొండాపూర్ జూన్ 3 (జనం సాక్షి)**

మండల కేంద్రమైన కొండపూర్ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా పదవి బాధ్యత చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ సోమేశ్వరి, భారతీయ జనతా పార్టీ మండల నాయకులు మర్యాదపుర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజె శారు. అనంతరం సీఐ, ఎస్సై లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి అమ్రాది ఎల్లయ్య, సీనియర్ నాయకులు మల్లేశం,వేమారెడ్డి,జోగి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శివ, కృష్ణ గౌడ్ నాయకులు విష్ణు, శ్రీనివాస్, మల్లేశం, శ్రీను, హరికృష్ణ, మహేష్, వీరేశం,మల్లారెడ్డి,భాను,అనిల్,మహిపాల్,మల్లేశం,అభినయ్,నరేష్ నాయక్,సూర్య,లక్ష్మన్,భూపాల్ గౌడ్ పాల్గొన్నారు.



# మతాలను కించపరిచే పోస్ట్‌లు పెడితే కఠిన చర్యలు

**- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి)**

నారాయణపేట జిల్లా పరిధిలో ఒక మతాన్ని ఇంకో మతం వారు కించపరుస్తూ సోషల్ మీడియాలో పోస్టులు చేస్తే అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. గురువారం ఉదయం నారాయణపేట జిల్లా పరిధిలో 2023 సంవత్సరం నుండి 2025 వరకు పలు సామాజిక మధ్యమాల్లో (ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్)లలో ఇతర మతాలను కించ పరుస్తూ సుమారు 20 పైగా పోస్టులు చేసిన యువకులకు జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ యోగేష్ గౌతమ్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే పండుగలను దృష్టిలో ఉంచుకుని జిల్లా పరిధిలో సోషల్ మీడియాలో ఒకరి మతాన్ని ఇంకొకరు ద్వేషిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు చేయడం వల్ల మత ఘర్షణలకు దారితీస్తుందని అలాంటి సెన్సిటివ్ విషయాలను సహించేది లేదని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుని జైలుకు పంపించడం జరు గుతదని హెచ్చరించారు. ఇకపై ఇలాంటి విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేయరాదని యువకులకు సూచించారు. కొంతమంది అనుకోకుండా సోషల్ మీడియాలో వచ్చిన పోస్టులను గమనించకుండా వెంటనే ఫార్వర్డ్ చేయడం జరుగుతుందని అలాంటి వారి పై సోషల్ మీడియా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఇకపై సోషల్ మీడియాలో వచ్చే ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే ఇతరులకు షేర్ చేయాలని తెలిపారు. సోషల్ మీడియాని పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని, సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పి నల్లపు లింగయ్య, ఎస్‌బి ఎస్సై నరేష్, ఎస్సైలు రాముడు, భాగ్యలక్ష్మి రెడ్డి, రాము, బాలరాజు, విజయ్ కుమార్, ఏఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబాలకు తలసాని అనిల్ రెడ్డి ఆర్థిక సహాయం



**ఊర్కొండ, జులై 03 (జనం సాక్షి)**

మండలంలోని పలు గ్రామాలలో అనారోగ్యంతో, ప్రమాదాలలో చనిపోయిన కుటుంబాలకు నేనున్నానని భరోసానిస్తూ ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ యువ నాయకులు మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అందిస్తున్నారనీ మండల కాంగ్రెస్ నాయకులు తెలియజేశారు. రాచాలపల్లి గ్రామ పరిధిలోని కళ్యా తండకు చెందిన టాగూర్ నాయక్, ఇప్పపహాడ్ గ్రామానికి చెందిన గడ్డం జంగమ్మ, జాకినాలపల్లి గ్రామానికి చెందిన పోలే బాల స్వామి అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి ఆ కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఒక్కొక్క కుటుంబానికి రూ.5000 చొప్పున 15 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ నాయకుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో ఊరుకొండ పేట ఆలయ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఊర్కొండ మండల అధ్యక్షులు కొమ్మగోని వెంకటయ్య గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య,సీనియర్ నాయకులు దుబ్బ మల్లేష్, బాలస్వామి, కొమ్మగోని నాగరాజు గౌడ్. హరికృష్ణ, ఉప సర్పంచ్లు చంద్రయ్య, కృష్ణారెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

**- చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జులై 3 (జనంసాక్షి):**



తల్లిదండ్రులు ఎంతో శ్రమపడి తమ పిల్లలను చదివిస్తున్నారని కాబట్టి వారి ఆశయాలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉందని నాగర్ కర్నూల్ జిల్లా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవిర్భవించి 70 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రెటరీ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నాగర్ కర్నూల్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నాగర్ కర్నూల్ సౌజన్యంతో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగర్ కర్నూల్ పట్టణం లోని గవర్నమెంట్ హైస్కూల్‌లోని 177 మంది విద్యార్థులకు జామెట్రీ బాక్సులను పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా శ్రీరామ్ ఆర్య డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉపాధ్యాయులు చెప్పింది విని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ రాకేష్ వర్మ ,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంజీ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మాజీ కౌన్సిలర్ మాతృమూర్తికి నివాళులర్పించిన మాజీ మంత్రి

**వనపర్తి,జూలై03(జనంసాక్షి):**

వనపర్తి పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ కాగితాల లక్ష్మీనారాయణ మాతృమూర్తి బాలమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. కాగితాల బాలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ తన ఇంటికి వచ్చిన వాళ్ళను ఆప్యాయతతో పలుకరించి, అందరి ఆదరాభిమానాలు చూరగొన్న కాగితాల బాలమ్మ మృతి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ ఛైర్మన్ వామన్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు చెన్న కేశవ రెడ్డి, నందిమల్ల అశోక్, కే. మాణిక్యం, పరంజ్యోతి, రవి ప్రకాష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు బండార్ కృష్ణ, ఉంగ్లం తిరుమల్ ,కాగితాల గిరి,స్టార్ రహీం, ప్రశాంత్,డ్యానియల్ రఘు బ్రదర్స్, హరి బ్రదర్, గోకం శివ,చిట్యాల రాము, గోకం యాదగిరి,గొర్ల రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొక్కును చెల్లించుకున్న మంత్రి వీరాభిమాని

**- హాజరైన మంత్రి సతీమణి**

**మాగనూర్ (జనం సాక్షి):**

తను అభిమానించే నాయకుడుకి మంత్రి పదవి వస్తే తన ఇష్ట దైవమైన మాగనూర్ శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామికి 101 టెంకాయలను మొక్కుగా చెల్లిస్తానని మంత్రి ప్రియ శిష్యుడు మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేణు గౌడ్ మొక్కు కార్యక్రమంలో భాగంగా గురువారం స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 101 కొబ్బరి కాయలు కొట్టి మొక్కుతీర్చుకున్నాడు. ఈ కార్యక్రమంలో మంత్రి సతీమణి వాకిటి లలిత శ్రీ లక్ష్మీనర సింహస్వామి ఆలయంలో వేద పండితులు వాదిరాజ్ బన్నయ్య, వారిచే ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మంత్రి సతీమణికి ఆలయ కమిటీ కోశాధికారి కే కృష్ణయ్య శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమ ంలో ఆలయ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, అలయ పుజారి ప్రభు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వాకిటి శ్రీనీవాస్, మాజి సర్పంచ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.



# మొబైల్ పోతే.సి.ఇ. ఐ.ఆర్. పోర్టల్‌లో ఫిర్యాదు చేయండి

**- జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు**

**- రికవరి చేసిన మొబైల్స్ అందజేసిన జిల్లా ఎస్పీ**



**గద్వాల నడిగడ్డ, జులై 3 (జనం సాక్షి):** మొబైల్ ఫోన్ యజమానులు తమ ఫోన్ పోగొట్టుకుంటే చింతించవద్దని, తక్షణమే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ సిబ్బంది రికవరీ చేసి అప్పగించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు తెలిపారు. జిల్లాలో సెల్ ఫోన్ యజమానులు పోగొట్టుకున్న 52 సెల్ ఫోన్‌లను జిల్లా ఎస్పీ సెల్ ఫోన్ యజమానులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎవరైన తమ మొబైల్స్ దొంగతనం జరిగిన, పోగొట్టుకున్న చింతించాల్సిన అవసరం లేదని, అలాగని అజాగ్రత్తగా ఉండకూడదని అన్నారు. దొంగతనం, పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ కోసం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా పరిధిలో ఈ సంవత్సరం ఇప్పటి వరకు 853 సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయగా ఇందులో 413 సెల్ ఫోన్లను గుర్తించి అందులో ఇప్పటి వరకు 260 సెల్ ఫోన్ల ను స్వాధీనం చేసుకొని సెల్ ఫోన్ యజమానులకు అందజేయడం జరిగిందని అన్నారు. సెల్‌ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్ సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ https://www.ceir.gov.in నందు బ్లాక్ చేసి, సంబంధిత పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్పీ మొగిలయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


## ఆలయ హుండీ లెక్కింపు



**- ఆదాయం రూ.2.44 లక్షలు**

**కృష్ణ, జులై 03 (జనం సాక్షి):** కృష్ణ మండలం గుడెబల్లూర్ గ్రామంలో వెలసిన శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం హుండీని గురువారం దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ అర్చకులు,శ్రీ వారి ఆలయ కమిటీ సభ్యుల, గ్రామ పెద్దలు, సమక్షంలో హుండీ కానుకలను లెక్కించారు.హుండీ ఆదాయం 2 లక్షల 44 వేల 280 రూపాయలు వచ్చినట్లు తెలిపారు.ఆదాయం రూపాయలను దేవస్థానం అకౌంట్లో జమచేశారు. వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చు చేస్తామని అధికారులు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో డిఇఓ తనిఖీ



**చిలప్ చేడ్,03జులై జనంసాక్షి :** మండలంలోని వివిధ పాఠశాలను ఆకస్మికంగా జిల్లా విద్యాధికారి జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ గురువారం తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాల చిలప్ చేడ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిలప్ చేడ్, కస్తూరిబా బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిలప్ చేడ్‌లో ఉపాధ్యాయుల హాజరు, పాఠ్య ప్రణాళికలు,దినచర్య,తరగతి గది బోధన, విద్యార్థుల అభ్యాసన రికార్డ్ షీట్లు పరిశీలించి తరగతి గదిలో ప్రత్యక్షంగా విద్యార్థులచే మాట్లాడి ఉపాధ్యాయుల బోధన అలాగే విద్యార్థుల ప్రగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ అడిగిన ప్రశ్నలకు విద్యార్థుల నుండి సరైన సమాధానాలు వచ్చినందుకు విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు. అదేవిధంగా మండలంలో నూతనంగా ప్రారంభమైన కస్తూరిబా జూనియర్ కళాశాలను సందర్శించి వసతి సౌకర్యాలు బోధన సిబ్బందిని గురించి అక్కడ ఉన్న విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి విట్టల్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రమేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రతిభకు నగదు పారితోషికం

**- టెన్త్ టాపర్‌కు రూ.50వేల బహుమతి**

**వనపర్తి, జులై03 (జనంసాక్షి):** 2025 మార్చిలో జరిగిన 10వ తరగతి పరీక్షల్లో మదనాపురం మండల టాపర్‌గా మార్కులు సాధించిన అజ్జకొల్లు ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని దివ్యకు రూ.50 వేల నగదు పారితోషికం లభించిందని స్థానిక మండల విద్యాధికారి షేక్ ఫరూక్ హుసేన్ తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ప్రముఖ సామాజిక సేవా సంస్థయైన వీబిపి సమకూర్చిన ప్రోత్సాహక నగదు బహుమతులను జిల్లా విద్యాధికారి మొహమ్మద్ అబ్దుల్ ఘనీ అందజేశారని వెల్లడించారు. అబ్దుల్ ఘని మాట్లాడుతూ బాలికల విద్యను ప్రోత్సహించడానికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రారంభి ంచిందని దానితోపాటు వీబిపీ లాంటి స్వచ్ఛంద సంస్థ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా వనపర్తి జిల్లాలో బాలికలు విద్యలో ముందు ఉంటారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీ సత్యనారాయణ గౌడ్, దివ్య తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో ఐమాక్స్ లైట్స్ ఏర్పాటు

**- పేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రశాంత్ గౌడ్**



**కొండాపూర్ జులై 3 (జనం సాక్షి) :** కొండాపూర్ మండల పరిధిలోని తోగర్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, సదాశివపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రశాంత్ గౌడ్ తన స్వగ్రామంలో సొంత నిధులతో ఐమాక్స్ లైట్స్ ఏర్పాటు చేశారు. మంగళవారం కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి చేతుల మీదుగా ఐమాక్స్ లైట్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు ఇబ్బందులు లేకుండా గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద ఐమాక్స్ లైట్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కిషన్ రావు పంతులు, ఎం. అంజయ్య, సాగర్, దేవయ్య, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయంలో అభివృద్ధి శూన్యం

**- స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే విజయం**

**- మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి**



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు ఏళ్ళు కావ స్తున్న అభివృద్ధి శూన్య మని నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం నారా యణపేటని యోజక వర్గం దామరగిద్ద మండలంలోని గడిమున్కన్ పల్లిలో జరిగిన మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఎక్కడ చూసినా బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుంది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటివరకు చేసింది ఏమీలేదు అన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజ లను మోసం చేసి అధికారం లోకి వచ్చారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభు త్వం ఇచ్చిన సంక్షే మ పథకాలలో కోతలు ఎగవే తలు తప్ప చేసింది ఇచ్చింది శూన్యం అన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభు త్వాన్ని ఎన్ని కలు ఎప్పుడు వచ్చినా తగిన బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అని అన్నా రు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను బిఆర్ఎస్ వైపు మళ్లించి అధిక స్థానాల్లో విజయం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయ కులు కే.భీమయ్యగౌడ్, బి.వెంకట్ రెడ్డి,నర్సప్ప,భీం రెడ్డి,గుర్నాథ్ గౌడ్ ,బాపన్ పల్లి శ్రీనివా స్ ,మండల కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు అమలు చేయాలి

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేపూర్ రాములు**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్నికరెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు వెపూర్ రాములు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు ఏళ్ళు అవుతున్న చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. నియోజక వర్గంలో కానీ నారాయణపేట మండలంలో కానీ ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పనులు చేయలేదనీ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి తీసుకువచ్చిన పనులనే నేడు ఎమ్మెల్యే కొత్తగా శిలాఫలకాలు వేసి ప్రారంభిస్తున్నారనీ విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ కోటకొండ మండల ఏర్పాటు ఏమైందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీ మేరకు వెంటనే కోటకొండను మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. 69 జిఓ కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా చిత్తశుద్ధి ఉంటే నారా యణపేట మండలంలోని ప్రతి గ్రామానికి సాగు నీరు అందించేలా చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు.

# డెంగ్యూ పట్ల అప్రమత్తం

- మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత
- పట్టణంలో ఓ వ్యక్తికి డెంగ్యూ వ్యాధి నిర్ధారణ

జడ్చర్ల, జులై 3 (జనం సాక్షి): డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 23 వ వార్డు వెంకటపతి రావు కాలనీలో నివసించే ఒడిస్సా ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తికి డెంగ్యూ రావడంతో గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి స్థానిక కౌన్సిలర్ ఉమాశంకర్ గౌడ్, జడ్చర్ల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనుప్రియతో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా డెంగ్యూ వ్యాధికి గురైన వ్యక్తిని తన సొంత రాష్ట్రం ఒడిస్సాకి పంపించారు. కాలనీలో బ్లీచింగ్ పౌడర్ శానిటేషన్, ఫాగింగ్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధితో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించాలని, వారానికి ఒక్కరోజైనా ఇంటి లోపల, బయట నిల్వ నీరు ఉంటే పారబోయాలని, వానకాలంలో చిన్నపిల్లల తల్లిదండ్రులు మరింత జాగ్రత్తగా ఉంటూ ఇంటి లోపలికి దోమలు రాకుండా ఏర్పాట్లు చేసుకోవాలని, ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉన్న వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.



### దోమల నివారణకు చర్యలు అవసరం

వర్షాకాలం నేపథ్యంలో జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో దోమల నివారణకు మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాలనీలలో క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయడం, ముఖ్యంగా కాలనీలలో ఉన్న ఖాళీ స్థలాలలో పేరుకు పోయిన చెత్త, వర్షపు నీరు చేరి దోమలకు ఆవాసంగా మారుతున్నాయి. దీనిపై మున్సిపల్ సిబ్బంది చర్యలు చేపట్టి కాలనీలలో ఉన్న స్థలాలను గుర్తించి శుభ్రం చేయించడం, బ్లీచింగ్ పౌడర్ తో శానిటేషన్ చేయించి, పట్టణంలో క్రమం తప్పకుండా దోమల నివారణ కు ఫాగింగ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో వేగం పెంచాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా బ్యూరో, జులై 3 (జనం సాక్షి): ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నా యక్ అధికారులను ఆదేశించారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వెంట వెంటనే నిర్మాణాలను ప్రారంభిస్తే దశలవారీగా డబ్బులు వారి వారి ఖాతాల్లో జమ అవుతాయని, ఆలస్యం చేస్తే డబ్బులు జమ కావడం కూడా ఆలస్యమేజరుగుతుందన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 11 వ వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి హౌసింగ్ అధికారులు వేసిన మార్కింగ్ ను కలెక్టర్ పరిశీలించారు. లబ్ధిదారురాలికి శుభాకాంక్షలు తెలిపారు. ఇంటి నిర్మాణాన్ని మధ్యలో ఆపకుండా, ఆలస్యం చేయ కుండా త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పట్టణం లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల గ్రౌండింగ్ పూర్తి చేసేందుకు మున్సిపల్, హౌసింగ్ అధికారులు ఎక్కడ జాప్యం లేకుండా సమన్వ యంతో పని చేయాలన్నారు. అయితే తమ వార్డుకు వచ్చిన కలెక్టర్ తో ఆ వీధికి చెందిన పలువురు మహిళలు నీటి సమస్య తీర్చాలని మొర పెట్టుకున్నారు. స్పందించిన కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను పిలిచి వెంటనే సమస్యను పరిష్కరించాలనిఆదేశించారు. హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు, వార్డు ఆఫీసర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి


- మునిపల్లి మండల విద్యాధికారి భీమ్ సింగ్



సంగారెడ్డి, జూన్ 03 (జనం సాక్షి) ప్రాథమిక స్థాయిలో చదువుతున్న విద్యార్థులకు అర్థమయ్యే విధంగా నాణ్యమైన విద్యను అందించాలని మునిపల్లి మండల విద్యాధికారి భీమ్ సింగ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన మునిపల్లి హరిజనవాడ మండల పరిషత్ పాఠశాలను ఎంఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, మధ్యాహ్న భోజన నిర్వహణ రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ పిల్లలకు ప్రాథమిక స్థాయి విద్య కీలకమని వారికి అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు బోధించే అవసరం ఉందన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు రోజురోజుకు అధికమవుతున్నందున విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల వైపు మళ్లించే విధంగా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శరణమ్మ, దుర్గయ్య సిఆర్పి విఠల్ పాల్గొన్నారు.

## పెచ్చులుడుతున్నా తాసిల్దార్ కార్యాలయం

చిన్నశంకరంపేట, జులై 03 (జనం సాక్షి) వర్షాలు పడటంతో తాసిల్దార్ కార్యాలయంపై కప్పు పెచ్చులు ఊడి కిందపడ్డాయి. అనేకమంది ప్రజలు రిజిస్ట్రేషన్‌కు వస్తూ పోతుంటారు. ఇతర పనుల మీద కూడా ప్రజలు నిత్యం కార్యాలయముకు వస్తుంటారు. తాహసిల్దార్ కార్యాలయం లోనికి వెళ్లే దారిలో పైకప్పు పెచ్చులూడి కింద పడ్డాయి. దీంతో కార్యాలయానికి



వెళ్లాలంటే ప్రజలు జంకుతున్నారు. అలాగే కార్యాలయంలోని ఓ గదిలో ఇలాగే పెచ్చులు ఊడుతున్నాయి. అధికారులు సిబ్బంది ఆ గదిలోకి వెళ్లకుండా ఇతర గదిలో పనులు నిర్వహిస్తున్నారు. 25 ఏళ్ల క్రితం తహసిల్దార్ కార్యాలయాన్ని నిర్మించారు. ఇప్పటినుండి మరమతులు నోచుకోలేక పై కప్పు స్లాబ్ పెచ్చులూడి పడుతున్నాయి. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పాండురంగ విఠలేశ్వర ఆలయంలో

## ఆషాడ మాస మహోత్సవాలు



రాయికోడు ,జులై 3,(జనం సాక్షి) మండల కేంద్రమైన రాయికోడు లోని శ్రీ రుక్మిణి పాండురంగ విఠలేశ్వర ఆలయంలో ఆషాడ మాస మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రతి బుధవారం దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా వివిధ కళాకారులు దేవాలయంలో భజన కీర్తన నిర్వహిస్తున్నారు. రంగురంగుల విద్యుత్ దీపాలతో దేవాలయాన్ని అలంకరణ చేశారు బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ పుర ప్రముఖులతో పాటు భజన కళాకారులు విశ్వనాథం పంతులు, మాదయ్య స్వామి, వీరన్న, మల్లేశం,ర్యాజు తోపాటు జంబిగి రాయికోడ్ అల్లాపూర్ మామిదాపూర్ నల్లవల్లి రాయిపల్లి ఇందూర్ నిర్జపుల తదితర గ్రామాల భక్తులు భజన కీర్తనలు నిర్వహించి జాగరణ చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్ వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ అన్నదాత గువ్వా నారాయణ పంతులు, భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## ఫార్మర్ ఐడిని నమోదు చేసుకోవాలి

- మంజీర రైతు సమాఖ్య రాష్ట్ర కోశాధికారి జైపాల్

కొండాపూర్ జూన్ 3 (జనం సాక్షి) రైతులకు ఆధార్ కార్డు తరహాలో 11 అంకెల నెంబర్‌తో విశిష్ట గుర్తింపు కార్డును రైతులు అందరు చేయించుకోవాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రభుత్వ స్కీంలు రైతులకు అందించడానికి విశిష్ట కార్డులు పనిచేస్తాయని మంజీర రైతు సమాఖ్య రాష్ట్ర కోశాధికారి డి.జైపాల్ అన్నారు. గురువారం కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్ పంచాయితీ కార్యాలయంలో రైతులకు విశిష్ట గుర్తిపు కార్డుల కోసం రైతుల వివరాలను వ్యవసాయశాఖ అధికారులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంజీర రైతు సమాఖ్య రాష్ట్ర కోశాధికారి డి.జైపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు పొందాలంటే ఆధార్ తరహాలో పట్టాపాస్ బుక్ ఆధారంగా రైతుల వివరాలను నమోదు చేస్తున్నారని, రైతులు వ్యవసాయ శాఖ అధికారుల వద్ద తమ వివరాలను నమోదు చేసుకొని ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మారెపల్లి సొసైటీ డైరెక్టర్ జాకీర్, పంచాయితీ కార్యదర్శి ఇందిర, కాంగ్రెస్ నాయకుడు అనిల్ కుమార్, ఎఇఓ రవి, రైతులున్నారు.

## మైనర్ ఇరిగేషన్ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్




నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి): మైనర్ ఇరిగేషన్ ద్వారా నీటి వనరులపై నిర్వహించిన శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏడవ మైనర్ ఇరిగేసన్ సెన్సస్ రెండవ నీటి వనరుల సెన్సెస్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ,నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు ఆహ్వానం

- స్పెషల్ ఆఫీసర్ బాలలక్ష్మీ

పాపన్నపేట,జులై 03 (జనంసాక్షి) : పాపన్నపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అసిస్టెంట్ కుక్ పోస్టుకు అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేక అధికారి బాలలక్ష్మీ సూచించారు. పదవ తరగతి పాసైన, ఆసక్తి గల



మహిళలు ఈనెల 5వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ పాఠశాలలో 199 మంది విద్యార్థులు చదువుతున్నట్లు ఆమె తెలిపారు.

# హెూటల్లో నాణ్యమైన సీసీ కెమెరాలు తప్పనిసరి

**దాబాలలో మద్యం నిషేధం తప్పనిసరి**

**రాత్రివేళ రాత్రి 11:30 వరకు మాత్రమే**

**తూప్రాన్ డీఎస్పీ నాగేందర్ గౌడ్**



**తూప్రాన్ జూలై 3 (జనం సాక్షి):** రాత్రి వేళలో దాబాలు రాత్రి 11 గంటల 30 నిమి షాలకు కిచెన్ క్లోజ్ చేయాలని మరో అరగంటలో పూర్తిగా బంద్ చేయాలని నిబంధనలు అతిక్రమి ంచిన డాబాలపై చిటపరమైన చర్యలు తీసుకుంటా మని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు. ఎస్పీ తూప్రాన్ నర్సాపూర్ రామాయంపేట సర్కిల్ పరిధిలో గల దాబాలు, హెూటల్లు, టీ టైం, నిర్వాహకులతో తూప్రాల్లో ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మీ లాభాల కోసమో వ్యాపారాల ఎదగాలనో స్వ లాభల కోసం హెూటల్‌లో దాభలలో నాణ్యతలేని ఫ్రిజ్లో నిలువ బూజు పట్టిన పదార్థాలను వాడ వద్దని నిర్లక్షం వహిస్తే కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని నిర్లక్షం వహిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ నరేందర్ గౌడ్ తెలిపారు. దాబాలో మద్యం సిట్టింగ్ ఏర్పాటు చేస్తే తగిన వ్యక్తులు రోడ్డుపైకి వచ్చి ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు.

రోడ్డు ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం రోడ్డుపై పడి వారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. మీ స్వలభాల కోసం మద్యం సిట్టింగ్ వేసి వారితో కుటుంబాలతో ఆటలాడితే అదే కర్మ తిరిగి మీకు ఏదో రూపంలో తగులుతుంది అని అన్నారు. రహదారిపై ఎక్కడైనా ప్రమాదం జరిగితే గయలైన వారికి తక్షణమే చికిత్స అందించడానికి ఆసుపత్రికి పంపించాలని సహాయం చేసిన వారికి తాము అండగా ఉంటామని చెప్పారు.

ఈ సమావేశంలో నర్సాపూర్ సిఐ అనిల్ రెడ్డి రామాయంపేట సిఐ వెంకట్ రాజు గౌడ్ సీఐ రంగా కృష్ణ శివానందం డివిజన్లోని ఎస్ఐలు పోలీసులు హెూటల యజమానులు పాల్గొన్నారు. దాబా హెూటళ్లకు ఎదురవుతున్న సమస్యలను డిఎస్పికి విన్నవించారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో రెట్టింపు ఆదాయం



**శివ్వంపేట జూలై 3 జనంసాక్షి :** ఆయిల్ ఫామ్ సాగు వల్ల రెట్టింపు ఆదాయం పొందవచ్చునని వరి పంటకు ప్రత్యామ్నాయంగా దీనిని రైతులందరూ సాగు చేయొచ్చునని మండల వ్యవసాయ అధికారి లావణ్య తెలిపారు. మండల పరిధిలోని పెద్దగొట్టిముక్ల గ్రామానికి చెందిన గడ్డం జ్యోతి సాగు చేసిన ఆయిల్ ఫామ్ తోటను గురువారం మండల వ్యవసాయ అధికారి లావణ్య సందర్శించి, పంటను క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ కోతులతో ఇబ్బంది పడుతున్న రైతులకు పామ్ ఆయిల్ పంట వరంగా మారబోతుందని ఆమె చెప్పారు. ఫామ్ ఆయిల్ మంచి దిగబడును ఇస్తుందని, ఇది ఒక ఎకరా వరికి సరిపోయే నీటితో, నాలుగు ఎకరాల ఫామ్ అయిల్ తోట సాగు చేయొచ్చన్నారు. రైతులు ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా కంపెనీ వాళ్ళే ఫామ్ ఆయిల్ గెలలను కొనుగోలు చేస్తారని ఎకరానికి 57 మొక్కలు నాటుకుంటే, ఒక చెట్టు 200 రూపాయలు ఉంటే ప్రభుత్వం 20 రూపాయలకే రైతులకు అందిస్తుందని చెప్పారు. డ్రిప్ పరికరాలు ఎస్సీ ఎస్టీ రైతులకు 100 శాతం, బీసీ రైతులకు 90 శాతం, అలాగే ఓసి రైతులకి 80 శాతం సబ్సిడీలతో రైతుల అందుతుందని లావణ్య వివరించారు. పామాయిల్ వేసుకున్న రైతులకు రైతుభరోసా తో పాటు సంవత్సరానికి ఎకరానికి సాగు ఖర్చుల కింద రూ. 4200 లు ప్రభుత్వం చెల్లిస్తుందని ఆమె తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుచేయలనుకునే రైతులు మండల వ్యవసాయ ఆఫీసుకు లేదా ఈ నెంబర్ 897772 5906 కాల్ చేయాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో లావణ్య తో పాటు కంపెనీ ప్రతినిధి అజయ్ కుమార్ ఉన్నారు.

# సిగాచి పరిశ్రమ ప్రమాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్**



**సదాశివపేట జూలై 3(జనం సాక్షి)** పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న సిగాచి పరిశ్రమ యాజమాన్యం యొక్క నిర్లక్ష్యం వలన నలభై రెండు మంది కార్మికులు చనిపోయారని, చనిపోయిన కార్మిక కుటుంబాలకు తక్షణమే కోటి రూపాయలు ఇవ్వాలని ఇంతటి ప్రమాదానికి కారణమైన కంపెనీ యజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలని సిఐటియు సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాషా మైలారం పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న సిగాచి కంపెనీ యొక్క నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు. ఇంతటి ఘోరమైన ప్రమాదం జరిగిందంటే ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. పరిశ్రమలను సరైన సమయంలో తనిఖీలు చేయకపోవడం వలన ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ,ఇప్పటికి ఇంకా అనేకమంది ఆసుపత్రిలో చావు బ్రతుకుల మధ్య ఉన్నారని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రమాదానికి కారణమైన కారణాలు ఏమిటో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరిశ్రమ యజమాన్యంపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి ప్రమాణాలు జిల్లాలో ఏ పరిశ్రమలో జరగకుండా అధికారులు తనిఖీలు నిర్వహించి తగు జాగ్రత్తలు వహించే విధంగా యజమానాలకు చెప్పాలని ఆయన అన్నారు. ఆస్పత్రిలో ఉన్న కార్మికుల కుటుంబాలను కూడా యాజమాన్యం ఆదుకోవాలని చనిపోయిన ప్రతి కార్మిక కుటుంబానికి తక్షణమే కోటి రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నోబెల్టేజ్ సమస్యను పరిష్కరించకుంటే బిల్లులు చెల్లించం

**శివ్వంపేట జూలై 3 జనంసాక్షి:** మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామంలోని 12వ వార్డులో గత సంవత్సరం కాలంగా ఉదయం 6 గంటల నుంచి ఉదయం 10 గంటల వరకులో వోల్టేజ్ విద్యుత్ సరఫరా వల్ల గృహాలలో ఉండే ఎలక్ట్రికల్ పరికరాలు కాలిపోతున్నాయని లక్ష్మి నగర్ కాలనీవాసులు తెలిపారు. గురువారం ఈ విషయంపై కాలనీవాసులు నోవోల్టేజ్ సమస్య చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యుత్ శాఖ ఏఈకీ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత సంవత్సరం కాలంగా విద్యుత్ సిబ్బందికి, లైన్ ఇన్ స్పెక్టర్‌కు పలుమార్లు చెప్పిన ఈలో వోల్టేజ్ సమస్యను పరిష్కరించట్లేదన్నారు. సమస్య పరిష్కారం అయ్యేంత వరకు ఈ నెల నుండి విద్యుత్ చార్జీలు చెల్లించమని లైన్మెన్ కూడా తెలియజేయటం జరిగినదనీ కాలనీవాసులు వజ్జ సతీష్, వజ్జ ప్రవీణ్, వజ్జ నాగరాజు, ఇసుగారి నాగరాజు తెలిపారు.



# బకాయిలను విడుదల చేయాలి : పిడిఎస్‌యు

**మక్తల్, జూలై 03 (జనంసాక్షి) :** పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసి, ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి భాస్కర్ అన్నారు. మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు అజయ్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల నుండి పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ మిస్ బకాయిలను విడుదల చేయకుండా కాలయాపనతో విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 19 , 20 నెలల గడుస్తున్న ప్రభుత్వం విద్య రంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి అజయ్, జిల్లా నాయకులు గణేష్, అనూష, అఖిల, నవీన్, అమ్రేష్, పి వై ఎల్ జిల్లా నాయకులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను అభినందించిన ఎంఈఓ



**మక్తల్, జూలై 03 (జనంసాక్షి) :** క్రీడా పాఠశాలకు ఎంపికల్లో భాగంగా మక్తల్ మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్‌జిపి మక్తల్ పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు ఉపాధ్యాయురాలు దీప గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మక్తల్ మండల కేంద్రంలో నారాయణపేట జిల్లా సైక్లింగ్ సంఘం ఆధ్వర్యంలో రిటైర్డ్ విశ్రాంత పిఈటి గోపాలం 15 రోజులపాటు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. గత నెల నారాయణపేట జిల్లాలో జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచి క్రీడా పాఠశాల రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఎంపీపీస్ జీపీ మక్తల్ పాఠశాలలో 4 వ తరగతి కి చెందిన ఈశ్వర్, వెన్నెల ఎన్నికవ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులను మక్తల్ మండల విద్యాధికారి అనిల్ గౌడ్ శాలువాలతో సన్మానించి అభినందించారు. రాష్ట్రస్థాయి క్రీడల్లో కూడా క్రీడా ప్రతిభను చాటి విద్యార్థి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఈ సందర్భంగా అనిల్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బి దీప కే అశోక్, బాబు, శ్రీవిద్య, ఆర్‌కే అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల్లో జోరుగా ఎన్నికల సందడి

**త్వరలోనే మున్సిపల్ ఎన్నికలు**

రాజ్యాగపరంగా బీసీ రిజర్వేషన్లు సాధ్యం కానప్పటికీ, తమ పార్టీ టికెట్లను 42 శాతం బలహీనవర్గాలకు కేటాయించాలన్న దృఢ సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ఉందని, ఈ ప్రక్రియను మున్సిపల్ ఎన్నికల్లో అమలు చేసే అవకాశాలున్నట్లు రాజకీయ పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు. ఆలస్యం చేస్తే ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుందనే దిగులు ప్రభుత్వ వర్గాల్లో ఉందంటున్నారు.

# 'ఎస్సీ ఎస్టీ' బాధితులకు పరిహారం ఇవ్వాలి

అందించడం జరిగిందని, 2024లో నమోదైన 34 కేసుల్లో ఒక కేసుకు మాత్రమే నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, 2025లో ఇప్పటి వరకు నమోదైన10 కేసులలో బాధితులకు బడ్జెట్ లేని కారణంగా నష్టపరిహారం ఇంకా చెల్లింపు జరగలేదని తెలిపారు. షెడ్యూల్ కులాలు, తెగల అభివృద్ధి శాఖ అధికారి ఉమాపతి మాట్లాడుతూ జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్‌లు ఎక్కడా లేరని వివిధ శాఖల అధికారుల సర్వే ఆధారంగా కేంద్రానికి నివేదిక పంపించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఖలీల్,డిపిఓ బిక్షపతి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జనార్ధన్, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు, స్థానిక తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## 12వ వార్డులో నీటి సమస్య పరిష్కారం

**సదాశివపేట జూలై 03 (జనం సాక్షి) :** సదాశివపేట పట్టణంలోని శ్రీ ఈశ్వర మార్కండేయ దేవస్థానం పాతకేరి 12వ వార్డు ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న నీటి సమస్య పరిష్కారమైంది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ అధినేత పులిమామిడి రాజు చొరవతో గురువారం 12వ వార్డులో బోర్ వేయించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్త పరుస్తూ పులిమామిడి రాజుకు తమ వార్డు ప్రజలందరి తరపున కృతజ్ఞతలను తెలియపరిచారు. పి.ఎం.ఆర్ యువసేన నాయకులు తాలెల్మ రాము, రాగం అనిల్, సోమ శంకర్, షేర్‌అలీ, వార్డు ప్రజలు జయమ్మ, రాణి, స్వరూప, సరోజ, ఎండీ ఆజామ్, గాలెమ్మ సురేష్, వేణు, శివ పాల్గొన్నారు.

## జాతీయ సేవారత్నకు బెంజిమెన్ ప్రశాంత్ ఎంపిక




**న్యాల్ కల్, జూలై 3 (జనం సాక్షి) :** న్యాల్‌కల్ మండలం, హద్నూర్ గ్రామానికి చెందిన బెంజిమెన్ పాస్టర్ ప్రశాంత్ జాతీయ సేవారత్న పురస్కారానికి ఎంపికయ్యారు. 2025 సంవత్సరానికి గాను అందజేయనున్న జాతీయ ఉత్తమ సేవారత్న అవార్డుకు ఎంపికైనట్లు జాతీయ అవార్డు ఎంపిక కమిటీ సభ్యులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా చేపడుతున్న పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా జాతీయ అవార్డు ఎంపిక కమిటీ చైర్మన్, నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా బెంజిమెన్ ప్రశాంత్ అవార్డు ఎంపిక పత్రాన్ని అందుకున్నాడు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతిలో నిర్వహించిన బహుజన సాహిత్య అకాడమీ కార్యక్రమంలో జాతీయ సేవారత్న అవార్డు గ్రహీతలను ఎంపిక చేశారు. జాతీయ సేవా రత్న అవార్డుకు తనను ఎంపిక చేయడం పట్ల బెంజిమెన్ ప్రశాంత్ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సమన్వయకర్త విష్ణు, గోవర్ధన్, శేఖర్, నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే చేసిన వారికి సీసీఎల్స్ మంజూరు చేయాలి

- సిద్దిపేట జిల్లా డీఈవోకు పీఆర్టీయూటీఎస్ వినతి

**సిద్దిపేట, జూలై 3 (జనం సాక్షి)**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సామాజిక కుటుంబ ఆర్థిక సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు ప్రత్యేక ఆకస్మిక సెలవులు(సీసీఎల్స్) మంజూరు చేయాలని పీఆర్టీయూటీఎస్ సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, అదరాసుపల్లి శశిధర్ శర్మ కోరారు. ఈ మేరకు సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాసరెడ్డికి గురువారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం సెలవు దినాలలో పని చేసినందుకు సీసీఎల్ జారీ చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సర్వేలో ఉపాధ్యాయులు సెలవు దినాల్లో పాల్గొని సర్వేను విజయవంతం చేశారని చెప్పారు. ఇతర జిల్లాలలో ఇప్పటికే విద్యాధికారులు ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. సిద్దిపేట జిల్లాలో కూడా సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సీసీ ఎల్స్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస రెడ్డి ఉపాధ్యాయులకు సీసీఎల్స్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు.

# చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకై ప్రత్యేక శ్రద్ధ

**ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తా**
**భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**
**రెవెన్యూ డివిజన్ జేఏసీ ఆధ్వర్యంలో వినతి**



**చేర్యాల జులై 03 (జనంసాక్షి) :** చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని,ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తానని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సభలో హామీ ఇచ్చారు. గురువారం చేర్యాల పట్టణంలోని కళ్యాణి గార్డెన్‌లో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన చామలకు చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయంపై చేర్యాల జేఏసీ ప్రతినిధులు కలిసి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం సమర్పించడంతో పాటు జేఏసీ చైర్మన్ డా. రామగళ్ల పరమేశ్వర్ మాట్లాడారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ఉన్నటువంటి అనివార్యమైనటువంటి పరిస్థితులను, చేర్యాల ప్రాంత ప్రజల ఆత్మగౌరవంతో ముడిపడి ఉన్నదని సభాముఖంగా ఎంపీకి వివరించారు. సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. చేర్యాల ప్రజల చిరకాల ఆకాంక్ష చేర్యాల రెవెన్యూ డివిజన్, ఎట్టి పరిస్థితులలో డివిజన్ అంశాన్ని తప్పకుండా పరిష్కరింపజేస్తా అని, ఈ విషయం ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు ఎవరు ఇబ్బందులు పడొద్దని రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని త్వరలోనే ఈ ప్రాంత ప్రజలు శుభవార్త వింటారని అన్నారు. ఎంపీకి చేర్యాల జేఏసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్, పుర్మ ఆగంరెడ్డి, అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, సనవాల ప్రసాద్,అందె నాని బాబు, రామడుగు బాలరాజు, జంగిలి యాదగిరి, సుందరగిరి భాస్కర్, పోలోజు వెంకటాద్రి, కర్రెడ్ల రఘుపతి రెడ్డి, ఈరి భూమయ్య,కుడిక్యాల బాల్ మోహన్, కత్తుల భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై యం.రాజేశ్వర్ గౌడ్ భౌతికకాయానికి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

– ఎస్పీ పరితోష్ పంకజ్ సంతాపం

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 03 (జనం సాక్షి)**





హైదరాబాద్, ఫిల్మ్ నగర్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న యం.రాజేశ్వర్ గౌడ్ ఈ నెల 02న రాత్రి బల్కంపేట ఎల్లమ్మ బోనాల బందోబస్తును ముగించుకొని తన కారులో ఇంటికి సంగారెడ్డి వస్తుండగా మార్గమధ్యలో సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో గల చర్యాల చౌరస్తా వద్ద రాత్రి అందాజ 1:30 గంటల సమయంలో రోడ్డు ప్రమాదం జరిగి, చికిత్స కొరకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. యం.రాజేశ్వర్ గౌడ్ ఎస్సైగా 1990లో జిల్లా పోలీసు శాఖలో కానిస్టేబుల్‌గా నియామకమై, ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ లలో సాధారణ విధులతో పాటు స్టేషన్ రైటర్‌గా విధులను నిర్వహించారు. అనంతరం జిల్లా టెక్నికల్, కంప్యూటర్ విభాగంలో సుమారు 15 సంవత్సరాలుగా ఐటి సెల్ ఇంచార్జ్‌గా విధులను నిర్వహించారు. ఆయనకు భార్య గాయత్రితో పాటు ఇద్దరు పిల్లల సంతానం ఉన్నారు. రాజేశ్వర్ గౌడ్, ఎస్సైగా జిల్లా పోలీసు శాఖలో అందించిన సేవలను కొనియాడుతూ, ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబసభ్యులకు జిల్లా పోలీసు శాఖ ఎల్ల వేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డియస్పీ సత్యయ్య గౌడ్, ఆర్.ఐ రామరావ్, ఆర్మ్‌డ్ సిబ్బంది, ఐ.టి సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురుపీఠంలో ప్రత్యేక పూజలు

**శివ్వంపేట, జులై 3 (జనంసాక్షి) :** శివ్వంపేట మండలం గూడూర్‌లోని శ్రీ గురుపీఠంలో కొలువైన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం, షిరిడి సాయిబాబా దేవాలయంలో మూల మూర్తులను గురువారం భక్తులు దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివార్లకు భక్తులు అభిషేకాలు, అర్చనలు చేపట్టి గురుదేవుల ఆశీస్సులు పొందారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్, గురువారం అన్నప్రసాదం కోసం 34 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఆలయ వ్యవస్థాపకులు, శ్రీ గురుపీఠం ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగొని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు అన్నదానం చేశారు. శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో, శ్రీ దత్తాత్రేయ మహాస్వామి గురుపరంపరలు, సాయిబాబా దేవతల యొక్క ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉంటాయని వారికి ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలు లభించాలని శ్రీ గురుపీఠం ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ పెద్దగొని శివకుమార్ గౌడ్ దీవెనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, జిన్నారం పెద్దగొని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, కంది అశోక్, అంజిరెడ్డి, బొల్ల ఆంజనేయులు, సిబ్బంది కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్, బల్కంపేట ..స్కర్, మైసయ్య యాదవ్, భక్తులు తదితరులు ఉన్నారు.



## చెడు అలవాట్లతో జీవితాలను పాడు చేసుకోవద్దు : ఎస్సై



**నంగునూరు, జులై 3 (జనం సాక్షి)**

చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస అయి జీవితాలను నాశనం చేసుకోవద్దని రాజగోపాల పేట ఎస్సై ఆసిఫ్ అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్సై ఆసిఫ్ మాట్లాడుతూ మహిళల రక్షణ చట్టాలు, షీ టీమ్ విధులు, షీ టీమ్ ద్వారా రక్షణ పొందే విధానాన్ని వివరించారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. సామాజిక రుగ్మతలు, వాటి దుష్ఫలితాలను ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్, ఉపాధ్యాయులు జీడిపల్లి సురేందర్ రెడ్డి, సత్తయ్య, గోవర్ధన్, ఆదిరాల సాయినాథ శర్మ, రాజయ్య, రాజు, సిద్దిపేట షీటీమ్ బృందం ఏఎస్ఐ కిషన్, మహిళా కానిస్టేబుళ్లు మమత, రజని, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు మెరుగైన వైద్యం అందాలి

- సెలవుల్లో కూడా పర్యవేక్షణ ఉండాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, జులై 3 (జనం సాక్షి):** నిరుపేదలకు మెరుగైన వైద్యం అందాలి... సెలవు రోజుల్లో కూడా ప్రజారోగ్యంపై ఆసుపత్రిలో డాక్టరు సిబ్బంది అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. గురువారం పెద్ద శంకరంపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పలు విభాగాలను పరిశీలించారు. పీహెచ్ సీలోని హాజరు పట్టికను తెప్పించుకుని పరిశీలించారు. ప్రతి రోజు ఇన్ పేషెంట్లు, అవుట్ పేషెంట్లు ఎంత మంది వస్తున్నారని, మందులు అందుబాటులో ఉన్నాయా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులు ప్రజల రక్షించడానికి ప్రజారోగ్యం ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారునికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

**మెదక్, జులై 3 (జనం సాక్షి):** రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు కొత్తేనగు లక్ష్మీనారాయణ బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి గురువారం అక్కన్నపేట గ్రామానికి చేరుకొని లక్ష్మీనారాయణ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని కోరారు.అదేవిధంగా హరిజనవాడకు చెందిన చాకలి ఎల్లం మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎల్లంకు కుటుంబ సభ్యులకు రూ. 5,000/-, కొత్తే నగు లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులకు రూ. 10,000/- ఆర్థిక సహాయం అందజే శారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్ర మా ద ం లో లక్ష్మీనారాయణ మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు.



లక్ష్మీ నారాయణ క్రియాశీలకంగా పార్టీలో పని చేశారని, 2001 నుండి బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నాడని తెలంగాణ ఉద్యమంలో పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొని గుర్తింపు తెచ్చుకున్నాడని వ్యక్తి అని అన్నారు. వీరి కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వీరితోపాటు రామాయంపేట మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, పిఎసిసి చైర్మన్ బాదే చంద్రం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పుట్టి యాదగిరి,సంపత్ ,రామాయంపేట మండల యూత్ అధ్యక్షులు ఉమామహేశ్వర్ , మాజీ కోఆప్షన్ మెంబర్ అబ్దుల్ అజీజ్, నాయకులు సుభాష్, శ్రీకాంత్ సాగర్,శ్రవణ్, నర్సింలు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బదిలీలతో కూడిన ప్రమోషన్లు చేపట్టాలి



- ఎస్టియు జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్

**మెదక్, జులై 3 (జనం సాక్షి):** మెదక్ పట్టణంలోని వివిధ పాఠశాలలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టి ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బదిలీలతో కూడిన ప్రమోషన్లు చేపట్టాలన్నారు లేనట్లయితే సీనియర్ ఉపాధ్యాయులకు నష్టం జరుగుతుందన్నారు. అదేవిధంగా టీజీజేఏసీతో కుదిరిన ఒప్పందం మెరకు పెండింగ్ బిల్లుల చెల్లింపు కొరకు ప్రతినెల 700 కోట్లు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దిలీప్ ప్రధానకార్యదర్శి రత్నాకర్ జిల్లా బాధ్యులు భూపతి గౌడ్, శ్రీనివాస్, సత్యనారాయణ, బాలకృష్ణ, అరుణ్ కుమార్, నరేష్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ హయాంలో పాత బజార్ అభివృద్ధి

తిరుమల్ పరంజ్యోతి

**వనపర్తి,జూలై03 (జనంసాక్షి):** మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సారథ్యంలో పాత బజార్ ప్రాంతాన్ని బీఆర్ఎస్ ఇతోధికంగా అభివృద్ధి చేసిందని ఆపార్టీకీ చెందిన మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్, పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి అన్నారు. బీఆర్ఎస్ పట్టణ కమిటీ అద్యక్షుడు మాజీ మున్సిపల్ చైర్మెన్ పలుస రమేశ్ గౌడ్ అధ్వర్యంలో గురువారం 18,19 వార్డుల్లో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పర్యటించారు ఇల్లిల్లూ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న మున్సిపల్ ఎన్ని కల్లో తమ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా తిరుమల్ పరంజ్యోతి మాట్లాడుతూ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హయాంలో పాత పట్టణం అన్ని హంగులతో సుందరంగా ఏర్పడ్డదని,రోడ్ల విస్తరణ,నల్ల చెరువు ట్యాంక్ బండ్, ఆలయాల పునర్నిర్మాణం, సి.సి.రోడ్లు,విద్యుత్తు, మంచి నీటి సరఫరాతో ప్రజలు సంతృప్తి చెందారని ,కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ కోతలు, మంచినీటి సరఫరా లేక నానా అవస్థలు పడుతున్నారని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ నాయ కులు వార్డులోకి వస్తే ఆసరా పింఛన్ల పెంపు, మహిళలకు రూ. 2500 పింఛన్, ఇందిరమ్మ ఇళ్లలో జరిగిన అవకతవ కలపై నిలదీయాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి కొనసాగాలంటే బి.ఆర్.ఎస్ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమములో బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మాజీ కౌన్సిలర్స్ బండారు కృష్ణ, నాగన్న యాదవ్, గులాం ఖాదర్ ఖాన్,ఇమ్రాన్,జోహెబ్ హుస్సేన్,వార్డ్ నాయకుల మురళీ సాగర్, ప్యాట తిరుపతయ్య, మొగులాలి,పట్టణ నాయకులు సూర్యవంశం గిరి,మంద రాము, డ్యానియల్, రామకృష్ణ, బాలరాజు, రామస్వామి, ఎ.కె. పాషా, బెంగాలీ.రఘు, అనపటి రాము,తోట శ్రీను,జానకి రామ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శంగా నిలిచిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు



**నారాయణఖేడ్, జూలై 03 (జనం సాక్షి)** ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ ఫీజులు కట్టి చదివిస్తున్న ఈ రోజుల్లో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు తాను చదువు చెప్పే పాఠశాలలోనే తన కుమారుని చదివిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారు. కల్హేర్ మండలం బిబిపేటకు చెందిన గుండు మహేందర్ నారాయణఖేడ్ మండలంలోని బాణాపూర్ ప్రభుత్వ పాఠశాలలో టీచర్ గా పని చేస్తున్నాడు. తను బోధించే పాఠశాలలోని తన కుమారుని చేర్పించి ఆదర్శంగా నిలిచాడు. ఈ క్రమంలో తన కుమారుడు అభిజిత్ ను అదే పాఠశాలలో చేర్పించాడు. అభిజిత్ ఒకటవ తరగతి నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నాడు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరము ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని ఉపాధ్యాయుడు గుండు నరేందర్ తెలిపారు.

## ఓపీఎస్ ప్రవేశపెట్టాలి : మంగ నరసింహులు



**పాపన్నపేట,జులై 03 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు,ఉపాధ్యాయులకు పిఆర్సీని వెంటనే ప్రకటించాలని తపస్ మండల శాఖ అధ్యక్షుడు మంగ నరసింహులు, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్‌లు డిమాండ్ చేశారు. గురువారం మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే 53 శాతం పిఆర్సీని ప్రకటించాలని,పెండింగ్ డిఎలు చెల్లించాలని, సీపీఎస్ రద్దు చేసి, ఓపీఎస్ ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. సిఆర్పీల సమ్మె నాటి జీతాలను ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. ఈకార్యక్ర ్మంలో ప్రసాద్ రెడ్డి, తులసిరాం,రాజశేఖర్,ప్రవీణ్ రవీందర్ తదితరులు ఉన్నారు.

## ఛలో హైదరాబాద్‌కు తరలిరావాలి

- నేడు కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షుల సమ్మేళనం : మల్లేశం గౌడ్



**కొల్చారం, జులై 3 (జనం సాక్షి):** రేపు హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో జరిగే రాజ్యాంగ పరిరక్షణ, గ్రామ, పట్టణ, మండల అధ్యక్షుల సమ్మేళనానికి కొల్చారం మండలం నుండి కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కర్గే ముఖ్య అతిథిగా హాజరవుతారు అన్నారు. మధ్యాహ్నం 2 :00 గంటలకు కొల్చారం బస్టాండ్ వద్ద బస్ రెడీగా ఉంటుందని, రావాల్సిన వారు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుతో పాటు మరో ఇద్దరు పేర్లు గ్రూప్‌లో పంపించాలన్నారు. ఈ ప్రోగ్రాం ముఖ్యమైనది కాబట్టి గ్రామీణ స్థాయి నాయకులు, గ్రామంలో పనిచేసే కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పకుండా హాజరవలసి ఉంటుంది ఎవరు కూడా మిస్ కావొద్దని కోరారు.

## మాజీ ఎంపీటీసీ సుంకరి శ్రీధర్‌ను పరామర్శించిన ఎంపీ చామల, కొమ్మూరి

**చేర్యాల, జులై 03 (జనంసాక్షి) :** ఆకునూరు గ్రామ మాజీ ఎంపీటీసీ సుంకరి శ్రీధర్ మాతృమూర్తి ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని ఎంపీ చామల కిరణ్ కుమార్, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గురువారం మాజీ ఎంపీటీసీ సుంకరి శ్రీధర్ తో పాటు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి మనోధైర్యం ఉండాలని తెలిపారు.





# సేవా గుణాన్ని చాటుకున్న హెడ్ కానిస్టేబుల్ వెంకోజి

**ఉర్కొండ జూలై 03 (జనం సాక్షి) :** మండలంలోని పలు గ్రామాల వెళ్లే రహదారుల ఇరువైపులా ముళ్ళ పొదలతో చెట్లతో కమ్మేసుకుపోయి వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని, ప్రజా ప్రతినిధులు గాని, అధికారులు గానీ పట్టించుకోవడంలేదని పలు వార్తాపత్రికలలో వచ్చిన కథనాలను చూసి చలించిపోయిన ఊరుకొండ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న వెంకోజీ తన సేవా గుణాన్ని మరొకసారి చూపించాడు.ముచ్చర్లపల్లి - రాంరెడ్డి పల్లి గ్రామాలకు వెళ్లే రోడ్డులో మలుపుల దగ్గర ముళ్ళ పొదలను తన సొంత ఖర్చులతో జెసిబి తో తొలగించారు. మండలంలో పలు సేవా కార్యక్రమాలతో అందరి మన్ననలు పొందుతున్న హెడ్ కానిస్టేబుల్ వెంకోజీ శభాష్ పోలీస్ అనిపించుకున్నారు. రహదారి వెంట వెళ్లే పలు గ్రామాల వాహనదారులు వెంకోజికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీతా దయాకర్ రెడ్డికి సన్మానం



**వనపర్తి బ్యూరో జూలై 03 జనంసాక్షి :** ఉత్తమ ప్రజా ప్రతినిధిగా ఉమ్మడి పాలమూరు జిల్లాకు విశిష్టమైన సేవలు అందించిన నాయకురాలు సీతా దయాకర్ రెడ్డి అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్‌గా వనపర్తి పట్టణంలో గురువారం జరిగిన ఒక అధికారిక కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన ఆమెను కళా వేదిక ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్‌గా ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఆమె అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి అబ్దుల్ గని,ఆర్ డి ఎస్ సంస్థ నిర్వాహకురాలు చిన్నమ్మ థామస్,కవి జనజ్వాల,గంధం నాగరాజు,యుగంధర్,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

**చారకొండ, జూలై 3 (జనం సాక్షి) :** చారకొండ మండల పరిధిలోని తుర్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థలాలలో ముగ్గులు పోసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు గోరేటి శివ మాట్లాడుతూ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో తుర్లపల్లి గ్రామంలో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు నిర్మించుకోవాలి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభివృద్ధికి కృషి చేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో శిరసనగండ్ల మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, సహదేవ్, మండల నాయకులు జెసిబి వెంకటయ్య, సాయి, తురకలపల్లి గ్రామ అధ్యక్షుడు బొమ్మ కంటి కృష్ణయ్య, మైనార్టీ అధ్యక్షుడు నజీర్, చంద్రమౌళి కారింగ్ కృష్ణయ్య, సత్తయ్య, కట్ట శేఖర్, పెద్దాపురం జగన్ మహారాజ్, బి శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం



**నాగర్ కర్నూల్ ఆర్సీ, జూలై 3(జనంసాక్షి):** డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం పరిధిలో 2025 సంవత్సరానికి డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని నాగర్ కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మదన్ మోహన్, విశ్వవిద్యాలయపు అధ్యయన కేంద్ర సమన్వయకర్త ఎం. అంజ య్య ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో విద్యా ర్థులు, అధ్యాపకుల సమక్షంలో అడ్మిషన్లకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇంటర్, ఐటీఐ లేదా ఇతర డిప్లమా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ కోర్సులకు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడిం చారు. ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ, రెగ్యులర్ డిగ్రీకి సమానమేనని, విద్యార్థులు ఎలాంటి అపో హలు పెట్టుకోకుండా అభ్యర్థించాల న్నారు. వచ్చే ఆగస్టు 13లోపు ఓపెన్ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశం పొందాలని సూచించారు. అదే విధం గా 2వ, 3వ సంవత్సర విద్యార్థులు అడ్మిషన్ ఫీజు చెల్లించాలన్నారు. అడ్మిషన్ కోసం విద్యా ర్థులు 10వ తరగతి మెమో, ఇంటర్ మెమో లేదా ఇతర అర్హతల సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, పాస్‌పోర్ట్ ఫోటోలను అప్‌లోడ్ చేసి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసు కోవచ్చు. ఏదైనా విద్యార్థులకు సందేహాలు ఉన్నచో 7382 929779 నంబర్ లేదా నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో సంప్రదించాలని తెలిపారు.

**టాస్క్ సిఓఓ, ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో**

# ఉచిత ల్యాప్టాపుల పంపిణీ



**వెల్దండ, జులై 3 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలో గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎనిమిది (8) ఉచిత లాప్టాప్ పంపిణీలు చేశారు. వారు మాట్లాడుతూ మారుతున్న డిజిటల్ ప్రపంచంతో పోటీ పడేలా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను సన్నద్ధం చేసేందుకై తనవంతు సహకారంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు ఉచిత ల్యాప్టాప్‌ల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు తెలియజేశారు. కార్పొరేట్ విద్యాలయాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ముందుకు సాగాలని తదనుగుణంగా తన వంతు సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాఠశాలకు ఎలాంటి సహాయాని అడిగిన వెంటనే స్పందించి, సహాయ సహకారాలు అందిస్తున్నారని,గతంలో విద్యార్థులకు వాష్ రూమ్స్ విషయంపై స్పందించి వెంటనే లక్ష రూపాయలతో వాటికి మరమ్మతులు చేయించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణ రత్నం, ఉపాధ్యాయులు మురళి, సీనియర్ నాయకులు దశరథ్ నాయక్,లాలూ నాయక్, నర్సింగ్,రమేష్,రఘు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు కొండల్ యాదవ్,రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**చారకొండ, జూలై 3(జనం సాక్షి)**

చారకొండ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కాసిం గారి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన ఎమ్మార్పీఎస్ చారకొండ గ్రామ కమిటీ అధ్యక్షులుగా పెద్దాపురం మల్లికార్జున్‌ను ఎన్నుకోవడం జరిగింది. మాజీ ఎంపీటీసీ గ్యార లక్ష్మణ్ ,కుల పెద్దలు జంతుక బాలయ్య,పెద్దాపురం కృష్ణయ్య, కొమ్ము భారీం,గ్యార కృష్ణయ్యలు,కొమ్ము రామస్వామి,చారకొండ బాలయ్య,కుల యువకులు తానేష్,చారకొండ విజయ్ గ్యార శివ, గ్యార రాజు,నరేష్, కలకొండ నాగరాజు,కొప్పు లావణ్య,చారకొండ రామస్వామి,చారకొండ తిరుమలేశ్,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం

**వెల్దండ జులై 03 (జనంసాక్షి) :** వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లోనిపల్లి గ్రామానికి చెందిన దుబ్బ మోహన్ అకస్మాత్తుగా మృతి చెందడంతో ఈ విషయాన్ని ఉప్పల వెంకటేష్ మిత్ర మండలి సభ్యుల ద్వారా తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి తక్షణ సహాయంగా 3000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల ట్రస్టు సభ్యులు సిద్దగోని రమేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్ముగోని నాగయ్య గౌడ్, గుద్దటి బాలరాజు, దూల గేల్వయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా పోతులూరి కళ్యాణ మహోత్సవ వేడుకలు



**చేర్యాల, జులై 03 (జనంసాక్షి) :** చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీ గోవిందంబ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గంగస్నానం అనంతరం శ్రీ గోవిందంబ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అష్టదిబ్బంధన అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. బ్రహ్మంగారి గుడి 100 సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతనమైన గుడిలోని బ్రహ్మంగారి కళ్యాణం జరిపిస్తే వర్షాలు పడి పంటలు బాగా పండుతాయని ఇక్కడి ప్రజల నమ్మకం. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పోలోజు చంద్రం, ఉపాధ్యక్షులు మెర్గోజు బాలు, పోలోజు బ్రహ్మయ్య, పోలోజు ఆనందం, పోలోజు నరసింహ చారి, పోలోజు రవి, పోలోజు రాజబాబు, కృష్ణమూర్తి, భద్రయ్య, కనుక చారి, కృష్ణమూర్తి, కనుక చారి, వెంకటేశం, బ్రహ్మయ్య,పోలోజు శ్రీనివాస్,పోలోజు రాజు,పోలోజు మహేందర్ మెరు గోజు కృష్ణమూర్తి పనుగంటి బిక్షపతి చుట్టుపక్కల గ్రామాల విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయి అధికారులు నిబంధనలు పాటించాలి

## నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి



**శివ్వంపేట జూలై 3 జనంసాక్షి :** ఎన్నికల సంఘం నియమ నిబంధనలను బూత్ స్థాయి అధికారులు కచ్చితంగా పాటించాలని నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. బూత్ స్థాయి అధికారులకు మండల కేంద్రమైన శివ్వంపేట లోని రైతువేదికలో మండల స్థాయి బూత్ లెవెల్ అవగాహన సదస్సు గురువారం జరిగింది. దీనికి నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి హాజరై మాట్లాడారు. బూత్ స్థాయి అధికారులు వారి విధులు ఏ విధంగా నిర్వహించాలనే అంశంపై శిక్షకులు లక్ష్మీనారాయణ అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని, ఫాం 6లో వారి పేర్లను నమోదు చేయాలన్నారు. అదేవిధంగా ఫామ్ 7 ద్వారా శాశ్వతంగా వలస వెళ్లిన వారిని, అలాగే మృతి చెందిన ఓటర్లను, ఓటర్ లిస్ట్ నుంచి తొలగించాలని, అందుకోసం మృతుల ఇండ్లకు వెళ్లి వారి సంబంధికుల సంతకాలు తీసుకొని ఫామ్ 7 పూర్తి చేయాలన్నారు. అదే మాదిరిగా ఒక గ్రామంలో నివాసం అంటూ, మరొక గ్రామంలో ఓటు హక్కు కలిగిన వారిని, పుట్టింటి నుంచి అత్తవారింటికి వెళ్ళిన మహిళా ఓటర్లను గుర్తించి వారికి ఫామ్ 8 ద్వారా ఓటు ట్రాన్స్ ఫర్ అవకాశం కల్పించాల న్నారు. ఈ మండల స్థాయి బిఎల్ఓ అవగాహన సమావేశంలో అంగన్వాడీ టీచర్లు ఎన్నికల నియమ నిబంధనలపై ఆన్లైన్ పరీక్ష రాశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ కమలాద్రి, ఉప తహసీల్దార్ షఫీయోద్దీన్ రెవెన్యూ సిబ్బంది అంగన్వాడీ టీచర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సమ్మేళనం

**నేడే హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమ్మేళనం**

**భారీగా జన సమీకరణ**

**వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్**



**వనపర్తి బ్యూరో జులై 03 జనంసాక్షి**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ (టీపిసిసి) ఆధ్వర్యంలో ఈ నెల 4న హైదరాబాద్ లాల్ బహుదూర్ స్టేడియంలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమ్మేళన కార్యక్రమానికి వనపర్తి నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున జన సమీకరణ చేస్తూ నియోజకవర్గం లోని గ్రామస్థాయిలోని గ్రామ కమిటీలను ఈ సమ్మేళనానికి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు కావాలని వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో అనేక కీలక నిర్ణయాలు అంశాలు చర్చించడం జరుగుతుందని వెల్లడించారు.

# విద్యుత్ ప్రమాదాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఎస్పీ డి. జానకి



**జడ్చర్ల, జులై 3 (జనం సాక్షి):**
వర్షాకాల నేపథ్యంలో రైతులు తమ వ్యవసాయ పనుల్లో విద్యుత్‌ను ఉపయోగించేటప్పుడు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డి.జానకి సూచించారు. వర్షాలు పడే సమయంలో విద్యుత్ తీగలు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు చుట్టూ నీరు నిలిచే అవకాశం ఉండడంతో ప్రమాదం పొంచి ఉంటుందని తెలిపారు. గతంలో విద్యుత్ షాక్ కారణంగా రైతులు ప్రాణాలు కోల్పోయిన దురదృష్టకర సంఘటనలు సంభవించాయని, అలాంటి ప్రమాదాలను నివారించేందుకు రైతులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి విద్యుత్ సంబంధిత సమస్యలు ఉంటే రైతులు తమ సొంతంగా పరిష్కరించేందుకు ప్రయత్నించకుండా, తక్షణమే విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించాలన్నారు. టోల్ ఫ్రీ నంబర్ 1912కు కాల్ చేసి అధికారుల సహాయం తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 ద్వారా పోలీసు సహాయం పొందవచ్చునని సూచించారు. రైతులు తమ భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.

# మున్సిపాలిటీలో డెంగ్యూ కేసు నమోదు

**– యు.పి.హెచ్.సి డాక్టర్ మనుప్రియ**



**జడ్చర్ల, జులై 3 (జనం సాక్షి):**
మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు సూపర్ ఫంక్షన్ సమీపంలో డెంగ్యూ కేసు నమోదు అయినట్లు జడ్చర్ల యు.పి. హెచ్.సి వైద్యాధికారిని డాక్టర్ మనుప్రియ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మెడికల్, మున్సిపల్ రాపిడ్ రెస్పాన్స్ టీమ్ డెంగ్యూ కేసు అయిన ఇంటిని సందర్శించి యాంటీ లార్వల్, యాంటీ మస్క్విటో చర్యలు చేపట్టి, కాలనీలో 100 ఇళ్లలో జ్వర సర్వే నిర్వహించడం జరిగిందని, డెంగ్యూ దోమలు ఎక్కువగా ఇంటి పరిసరాలలో ఆగి ఉన్న నీటి తోట్లలో గుడ్లు పెట్టి వ్యాధి కారకంగా మారుతాయి కాబట్టి ఇంటి పరిసరాలలో నీరు ఆగకుండా చూసుకోవాలని కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత, మున్సిపల్ కమిషనర్ లక్ష్మా రెడ్డి, కౌన్సిలర్ ఉమాశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్‌లో చేరిన బ్యాండ్ రామచంద్రయ్య

**రేవల్లి, జూలై 03 (జనంసాక్షి)**
గోపాల్ పేట్ మండల కేంద్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపిటిసి రామచంద్రయ్య వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గోపాల్ పేట పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడిగా శ్రీశైలం యాదవ్‌ను గ్రామ యాదవ సంఘం సమక్షంలో ఎన్నికైనందున ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి, సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కొంకి వెంకటేష్, ఉమ్మడి గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మంద సత్య శిలా రెడ్డి, మాజీ జెడ్పిటిసి మంద భార్గవి, కోటీశ్వర్ రెడ్డి, గోపాల్ పేట టౌన్ అధ్యక్షులు శివన్న, గంట వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పండరీపూర్ పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సులు

**- డిపో మేనేజర్ మల్లేశం**



**నారాయణఖేడ్, జూలై 03 (జనం సాక్షి)**
నారాయణఖేడ్ డిపో నుంచి పండరీపూర్ ప్రయాణికుల కోరిక మేరకు సాయంత్రం 5వ తేది శనివారం సాయంత్రం 6 గంటలకు నారాయణఖేడ్ నుంచి బస్సు బయలుదేరుతుందని నారాయణఖేడ్ ఆర్టిసి డిపో మేనేజర్ మల్లేశం గురువారం తెలిపారు. పండరీపూర్ నుంచి తిరుగు ప్రయాణం లో వయా తుల్జాపూర్ మీదుగా సోమవారం సాయంత్రం 7 గంటలకు నారాయణఖేడ్ చేరుకుంటుందని తెలిపారు. టోల్గేట్ టు బార్డర్ టాక్స్ లు పరిమిట్లు పార్కింగ్ ఛార్జీలు అన్ని కూడా ఆర్టీసీ మేనేజ్మెంట్ భరిస్తుందని తెలిపారు. త్వరగా టికెట్ బుక్ చేసుకోవాలని, అలాగే ఒక మనిషికి టికెట్ రాను పోను రూ. 2200 మాత్రమే. వివరములకు సంప్రదించ వలసిన ఫోన్ సంప్రదించాలన్నారు. 9959223170. 9441071134.

# గ్రామస్థాయి నాయకులతో జాతీయ నాయకుల సమావేశం

**- తొలిసారి గ్రామస్థాయి నాయకులతో జరిగే సమావేశాన్ని విజయవంతం చేయండి**



**నంగునూరు, జులై 3 (జనం సాక్షి)**
కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు గ్రామస్థాయి నాయకులతో శుక్రవారం హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ స్టేడియంలో సమావేశం నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నంగునూరు మండలం మాజీ అధ్యక్షుడు ఎండి ఇమ్రాన్ తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దేశంలో తొలిసారిగా గ్రామ స్థాయి నాయకులతో రే హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ స్టేడియంలో సమావేశం నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ సమావేశానికి జాతీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొంటారని వివరించారు. దేశంలోనే తొలిసారి గ్రామస్థాయి కాంగ్రెస్ జాతీయ స్థాయి అధ్యక్షుడు నిర్వహిస్తున్న ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**- మాజీ సర్పంచ్ ముక్తాల శేఖర్**

**వెల్దండ జూలై 03 (జనంసాక్షి) :** వెల్దండ మండల పరిధిలోని ఉమ్మడి కుప్పగండ్ల గ్రామ పరిధిలోని గొల్లోనిపల్లి గ్రామంలో దుబ్బ మోహన్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. కుప్పగండ్ల మాజీ సర్పంచ్ శ్రీ మొక్తాల శేఖర్ గారు వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే 4.000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగయ్య గౌడ్,గోరేటి దశరథం, దుబ్బ దేవయ్య,ఎండి అన్వర్,హుస్సేన్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

**- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సత్తయ్య**



**జడ్చర్ల, జులై 3 (జనం సాక్షి):** జులై 9న దేశవ్యాప్తంగా చేపట్టబోయే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్ వ్యతిరేకంగా జులై 9న చేపడుతున్న దేశవ్యాప్త కార్మిక సమ్మెలో భాగంగా గురువారం సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు మండల పరిధిలోని గంగాపూర్ పీ.హెచ్,సి డాక్టర్ ప్రతాప్ చౌవన్, జడ్చర్ల పి.హెచ్.యు.సి డాక్టర్ శ్వేతలకు సమ్మె నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు సత్తయ్య మాట్లాడుతూ కార్మికుల సంఘాల ఆధ్వర్యంలో కార్మికుల కోసం ఈనెల 9న చేపడుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో శివలీల, నర్సమ్మ, సమంత, కృష్ణవేణి, మంజుల, స్వర్ణలత, ప్రేమలత, జయలక్ష్మి, సరోజ, సుజాత, రజియా, సుగుణ, లత, శిరీష, సునీత తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు విశిష్ట గుర్తింపు కార్డులు ఉండాలి

**- వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్**

**వీపనగండ్ల, జులై 4 (జనం సాక్షి) :**



ప్రతి రైతుకు ఆధార్ తరహాలో విశిష్ట గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డాకేసర్ గౌడ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు పొందాలంటే రైతులకు ఇకనుంచి ఖచ్చితంగా విశిష్ట గుర్తింపు కార్డు ఉండాలి, 11 సంఖ్యలతో గుర్తింపు కార్డ్ ఉన్న రైతులకు కేంద్ర పథకాలు సక్రమంగా అందుతాయి అని అన్నారు. అకాల వర్షాలు, ప్రకృతి విపత్తులు సమయంలో నమోదు చేస్తే రైతు పంట సాగు చేసిన పూర్తి వివరాలు తెలుస్తాయి అని తెలిపారు. పీఎం కిసాన్, పంటల బీమా ఇతర కేంద్ర పథకాలు రైతులకు సకాలంలో అందుతాయని అందుకే ప్రతి రైతులు విశిష్ట గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ప్రతి రైతు ఆధార్ తో అనుసంధానమైన చరవాణి సంఖ్య ఇవ్వాలని కోరారు. రైతులకు పూర్తి సమాచారం కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి సంప్రదించాలని కోరారు.

# ఈడి ఎస్సీ కార్పొరేషన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఏ. నిషిత



**గద్వాల నడిగడ్డ, జులై 3 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా నూతన ఈడి ఎస్సీ కార్పొరేషన్‌గా ఏ.నిషిత గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఇంతకు క్రితము ఈడిగా ఉన్న రమేష్ బాబు బదిలీ అయిన సందర్భంగా ఆయన స్థానంలో బదిలీపై జిల్లాకు వచ్చినట్లు తెలిపారు. ఇంతకు క్రితం వనపర్తి జిల్లా డిటిడిఓగా పనిచేస్తూ జిల్లాకు బదిలీ అయినట్టు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.

# న్యాల్ కల్‌లో ప్రారంభమైన సప్తహా



**న్యాల్ కల్, జులై 3 (జనం సాక్షి) :**
స్థానిక శ్రీ రామలింగేశ్వర ఆలయంలో భక్తులు గురువారం సప్తహా కార్యక్రమాన్ని ప్రారంభించారు. వర్షాలు విరివిగా కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజానికం సుఖసంతోషాలతో జీవనం సాగించాలని కోరుతూ గత 2002 నుండి స్థానిక భక్తులు సప్తహ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. తాజాగా ఈ ఏడాది గురువారం నుండి కార్యక్రమాన్ని పునః ప్రారంభించారు. ప్రతి గంటకు ఇద్దరు భక్తుల చొప్పున 24 గంటల పాటు శ్రీరామ నామస్మరణ, హరే రామ హరే కృష్ణ, పాండురంగ విట్టల.. పండరినాథ విట్టాల, తదితర దేవి దేవతల నామస్మరణలతో భక్తులు సప్తహ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఏడు రోజుల పాటు కార్యక్రమం కొనసాగన ఉంది. సప్తహ ముగింపు చివరి రోజు పౌర్ణమి రోజున శ్రీరామలింగేశ్వరునికి ప్రత్యేక పూజలు, పల్లకి సేవ ఊరేగింపు, తదితర కార్యక్రమాలను చేపట్టనున్నారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన పదుల సంఖ్యలో సప్తహా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద గల సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల పాఠశాల/ కళాశాలను గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల/కళాశాలలో ఎంతమంది విద్యార్థినిలు ఉన్నారు. వారికి సరిపడా బెడ్స్( మంచాలు), మరుగుదొడ్లు, స్నానపు గదులు ఉన్నాయా లేదా అని ప్రిన్సిపల్‌ను అడిగారు. విద్యార్థినిలు నిద్రించే గదుల్లోకి వెళ్ళి బెడ్స్‌ను పరిశీలించారు. పాఠశాలలో ఇతర మౌలిక వసతి, సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులతో మాట్లాడి మోను ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా లేదా అని తెలుసుకున్నారు.

# ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వహించాలి

**- మెదక్ ఆర్‌డిఓ రమాదేవి**

**- 3 నుండి 17వరకు శిక్షణ కార్యక్రమాలు**





**మెదక్, జులై 3 (జనం సాక్షి):** ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వహించడానికే బిఎల్‌వోలకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆర్డీవో రమాదేవి సూచించారు. గురువారం మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం, మెదక్ మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 34 మంది బిఎల్‌వోలకు బూత్ స్థాయి అధికారులైన పంచాయతీ కార్య దర్శులు, అంగన్వాడీ టీచర్లు, వీ.ఆర్.ఎలకు అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ (ఏఎల్ఎంటి) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్య క్రమానికి మెదక్ ఆర్‌డిఓ రమాదేవి ముఖ్య అతిథి గా హాజరై ఆమె మాట్లాడారు. ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వహించాలని, నిష్పాక్షపాతంగా పోలింగ్ జరిగేలా చూడాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డోర్ టు డోర్ వెరిఫికేషన్ ,ఫారం 6 ద్వారా ఓట్ల నమోదు గురించి వివరించారు. జూలై 3 నుండి 17వరకు నిర్దేశించిన షెడ్యూల్ మేరకు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. తాసిల్దార్ లక్ష్మణ్ బాబు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# టిజిఆర్, గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

**గద్వాల నడిగడ్డ,జులై 3(జనం సాక్షి)**
2025-26 విద్యా సంవత్సరానికి జోగుళాంబ గద్వాల జిల్లా బీచుపల్లి బాలుర, మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్‌లోని టీ.జి.ఆర్.గురుకుల పాఠశాల, కళాశాల 6వ తరగతి నుండి 8వ తరగతి వరకు ఉన్న మిగిలిన ఖాళీ సీట్ల భర్తీ కోసం అర్హులైన విద్యార్థినీ విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మహబూబ్ నగర్ జిల్లా విద్యాశాఖాధికారి ఎ.ప్రవీణ్ కుమార్, తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ మహబూబ్‌నగర్ జిల్లా కన్వీనర్ బి.శ్రీనివాస్ సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు.

మరిన్ని వివరాల కోసం బీచుపల్లి 8106963904,బాలానగర్ బాలికలు 9951149909 పాఠశాలలను సంప్రదించవచ్చని తెలిపారు.అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తెలంగాణ గురుకుల విద్యా సంస్థలలో చదివి ఉత్తమ భవిష్యత్తు సాధించగలరని తెలియజేశారు.